DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, డిసెంబర్ 04, 2025



భద్రాచలం ట్రైబల్


## మ్యూజియం అద్భుతం

- యూఎస్ఏ రిటైర్డ్ ప్రొఫెసర్లు ప్రశంస
- గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తున్న మ్యూజియం
- రూపకల్పనపై ఐటీడీఏ పీఓ రాహుల్‌కు అభినందనలు

6లో




# గబ్బు పట్టిస్తున్న డబ్బులొల్లి



- కోటిస్తే కొంత పెట్టుకుంటాం
- రూ.50 లక్షలు ఏ మూలకొస్తాయి
- గెలవాలంటే ఇంకో రూ.50 లక్షలు తేవాల్సింది
- పైసలు పంచుడ్లో పోటీ పడాలి
- లేదంటే ఓట్లు పడడం కష్టమే
- "చేతి"రాత మారాలంటే నోటి మాటలు చాలవ్
- భద్రాద్రిలో సర్పంచ్ అభ్యర్థికి పైసల్ పరేషాన్
- ఇచ్చిన డబ్బు చాలదంటున్న ప్రధాన పార్టీ లీడర్
- సర్పంచ్ అభ్యర్థిపై దురుసు వ్యాఖ్యలు
- నా స్థోమతకు తగ్గట్టు ఇచ్చా
- వద్దంటే చెప్పండి తప్పకుంటా
- పోటీకి ముందే ఫైనాన్షియల్ గోల
- గెలుపు మాటలు మరచి
- డబ్బు మూటలకై కుస్తీ

2లో

గబ్బు రాజకీయాలకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదికగా మారాయా..? డబ్బే ప్రధాన ఎజెండాగా వ్యూహాత్మక ఎత్తుగడలకు నేతలు పాల్పడుతున్నారా..? అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందిన కాడికి జేబులో వేసుకునే దిశగా నేతలు అడుగులు వేస్తున్నారా..? అనే ప్రశ్నలకు ఖచ్చితంగా నిజమే అనే సమాధానం చెప్పేలా భద్రాచలంలో నెలకొన్న పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన భద్రాచలం సర్పంచ్ ఎన్నికకు సంబంధించి ఓ ప్రధాన పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు ఆ పార్టీని రచ్చ కీడ్చాయి పార్టీలో నెలకొన్న డబ్బు గోల వివాదం భద్రాద్రిలో చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ అభ్యర్థిపై ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు ప్రవర్తించిన తీరు విమర్శలకు దారితీస్తుంది ఓ తరుణంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వ్యక్తి తాను నామినేషన్ ఉపసంహరించుకుంటాను ఇలాంటి వేధింపులు నేను తట్టుకోలేనంటూ తేల్చి చెప్పేసిన స్థాయిలో నేతల వేధింపులు ఉండడం పార్టీ శ్రేణులు అసంతృప్తిని కలిగించింది. పార్టీకి అభ్యర్థిని ప్రకటించడమే తరువాయి ఆయనపై పైసల పంపిణీకి సంబంధించిన ఒత్తిళ్లు తీవ్రస్థాయిలో ఉండడంతో తీవ్ర మనస్థాపానికి గురైన పరిస్థితులు నెలకొన్నాయి అభ్యర్థి వయసును సైతం లెక్క చేయకుండా ఆ పార్టీలోని కొందరు నేతలు చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిస్తున్నాయి డబ్బు కోసం సర్పంచ్ అభ్యర్థి పై నేతలు చేసిన ఒత్తిళ్లు ప్రజల్లోకి ఇప్పుడిప్పుడే చేరుకుంటున్నాయి.

- డిడి 9 వార్త భద్రాద్రి కొత్తగూడెం

గిరిజన సమాజానికి

## సేవ చేయాలి

- ఐటీడీఏ పీవో బి. రాహుల్
- భద్రాచలం బీఈడీ కళాశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం
- విద్యార్థినులకు పోటీ పరీక్షల కోచింగ్ ఇప్పిస్తామని హామీ

7లో





## ఇది మన జాతర

- ఒకే జట్టులా కలిసి పని చేద్దాం
- మేడారం మహా జాతరను విజయవంతం చేద్దాం
- గత పుణ్యం వల్లే తల్లులకు సేవ చేసే అదృష్టం దక్కింది
- జిల్లా ఎస్పి కేకాన్ సుధీర్ రామనాథ్

3లో

- మార్పే లక్ష్యంగా లక్ష్మణ అస్త్రం
- శ్రీలతను గెలిపించడం అదృష్టం అంటున్న ఆ ప్రాంత శ్రేణులు
- ఆరంభంలోనే విజయం, 13వ వార్డు ఆయనకే సొంతం
- ప్రజా సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడికే పట్టం
- గల్లీ గల్లీలో ప్రచారం జోరు
- అడగడుగునా జన నీరాజనాలు
- బీఆర్ఎస్ కు బ్రహ్మరథం పడుతున్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు


8లో

## శ్రీలత గెలుపు కై లక్ష్మణ వ్యూహం

భర్త అడుగుజాడల్లోనే ప్రచారం








# గబ్బు పట్టిస్తున్న డబ్బులొల్లి

- కోటిస్తే కొంత పెట్టుకుంటాం
- రూ.50 లక్షలు ఏ మూలకొస్తాయి
- గెలవాలంటే ఇంకో రూ.50 లక్షలు తేవాల్సింది
- పైసలు పంచుడ్లో పోటీ పడాలి
- లేదంటే ఓట్లు పడడం కష్టమే
- "చేతి"రాత మారాలంటే నోటి మాటలు చాలవ్
- భద్రాద్రిలో సర్పంచ్ అభ్యర్థికి పైసల్ పరేషాన్
- ఇచ్చిన డబ్బు చాలదంటున్న ప్రధాన పార్టీ లీడర్
- సర్పంచ్ అభ్యర్థిపై దురుసు వ్యాఖ్యలు
- నా స్థోమతకు తగ్గట్టు ఇచ్చా
- వద్దంటే చెప్పండి తప్పకుంటా
- పోటీకి ముందే ఫైనాన్షియల్ గోల
- గెలుపు మాటలు మరచి
- డబ్బు మూటలకై కుస్తీ

**గబ్బు రాజకీయాలకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదికగా మారాయా..? డబ్బే ప్రధాన ఎజెండాగా వ్యూహాత్మక ఎత్తుగడలకు నేతలు పాల్పడుతున్నారా..? అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందిన కాడికి జేబులో వేసుకునే దిశగా నేతలు అడుగులు వేస్తున్నారా..? అనే ప్రశ్నలకు ఖచ్చితంగా నిజమే అనే సమాధానం చెప్పేలా భద్రాచలంలో నెలకొన్న పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన భద్రాచలం సర్పంచ్ ఎన్నికకు సంబంధించి ఓ ప్రధాన పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు ఆ పార్టీని రచ్చ కీడ్చాయి పార్టీలో నెలకొన్న డబ్బు గోల వివాదం భద్రాద్రిలో చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ అభ్యర్థిపై ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు ప్రవర్తించిన తీరు విమర్శలకు దారితీస్తుంది ఓ తరుణంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వ్యక్తి తాను నామినేషన్ ఉపసంహరించుకుంటాను ఇలాంటి వేధింపులు నేను తట్టుకోలేనంటూ తేల్చి చెప్పేసిన స్థాయిలో నేతల వేధింపులు ఉండడం పార్టీ శ్రేణులు అసంతృప్తిని కలిగించింది. పార్టీకి అభ్యర్థిని ప్రకటించడమే తరువాయి ఆయనపై పైసల పంపిణీకి సంబంధించిన ఒత్తిళ్లు తీవ్రస్థాయిలో ఉండడంతో తీవ్ర మనస్థాపానికి గురైన పరిస్థితులు నెలకొన్నాయి అభ్యర్థి వయసును సైతం లెక్కచేయకుండా ఆ పార్టీలోని కొందరు నేతలు చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిస్తున్నాయి డబ్బు కోసం సర్పంచ్ అభ్యర్థి పై నేతలు చేసిన ఒత్తిళ్లు ప్రజల్లోకి ఇప్పుడిప్పుడే చేరుకుంటున్నాయి.**

**డిడి 9 వార్త భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం కేంద్రంగా "చేతి"వాటం రాజకీయాలకు ఓ ప్రధాన పార్టీ నాయకులు శ్రీకారం చుట్టేశారు. ఆ పార్టీకి సంబంధించిన అభ్యర్థి నామినేషన్ వేశారో లేదో అప్పుడే ఆయనపై డబ్బుల విషయంలో ఒత్తిళ్లు ప్రారంభించారు. ఓటర్లకు పంపిణీ చేయాలనే పేరుతో లక్షల్లో డబ్బులు గుంజే ప్రయత్నంలో ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు పావులు కదుపుతున్నారు. ఆ ప్రధాన పార్టీ నుండి టికెట్ పొందిన అభ్యర్థి ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ 50 లక్షల వరకు పార్టీ పెద్దలకు ఇచ్చిన క్రమం వివాదానికి దారితీసింది. అభ్యర్థి ఇచ్చిన రూ 50 లక్షల పట్ల పార్టీలోని ముఖ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మరో రూ.50 లక్షలు తెస్తేనే పనవుతుందని గెలుపు సాధ్యమంటూ అభ్యర్థితో తెగేసి చెప్పడం వివాదానికి కారణమైంది. అభ్యర్థి రూ. కోటి రూపాయల వరకు పెట్టుకోవలసి ఉంటుందని పైన కొద్దో గొప్పో పార్టీ బరిస్తోందని చెప్పడంతో ఆ పార్టీలో రచ్చ మొదలైంది.

ఒక తరుణంలో అభ్యర్థిపై కనీస గౌరవం లేకుండా కొందరు నేతలు చేసిన వ్యాఖ్యలు పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన తాను తన స్థాయికి మించి రూ. 50 లక్షలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చానని ఇంతకుమించి అంటే నా వల్ల కాదని అవసరమైతే నామినేషన్ ఉపసంహరించుకుంటారంటూ తెగేసి చెప్పడంతో పార్టీలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్లు తెలుస్తోంది. ఒక ముఖ్యమైన ప్రజాప్రతినిదికి తెలిసి ఈ రచ్చ జరగడం విశేషం ఆయన మనుషులే అభ్యర్థి పట్ల అవహేళనగా మాట్లాడినట్లు సమాచారం.

## మహా ముదుర్లు.. ముందే తొందర పడ్డారు

టేబుల్ మీద రూ. కోటి రూపాయలు పెట్టు.. లేదంటే ఈ డబ్బులు కూడా తీసుకెళ్ళు అంటూ సర్పంచ్ అభ్యర్థిపై హుకుం జారీచేసారు ఆ పార్టీలోని మహాముదురులు . నామినేషన్ ఘట్టానికి సంబంధించిన కార్యక్రమం పూర్తి కాకముందే అభ్యర్థులకు గుర్తులు కేటాయించక మునుపే ప్రచారానికి సంబంధించిన ప్రణాళికలు రచించక ముందే కోటిపై కన్నేసిన పార్టీలోని ముదుర్లు దానికోసం రచ్చ రంబోలా చేయడం ఎన్నికలకు ముందే ఆ పార్టీకి చెడ్డ పేరు తెచ్చినట్లు అయిందని పార్టీలోనే అభిమానులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్పంచ్ ఎన్నికను అడ్డం పెట్టుకొని ఎంతోకొంత చేతివాటాన్ని ప్రదర్శించేందుకు ఉవ్విళ్ళూరుతున్న నేతలు శృతి తప్పి ప్రవర్తించారనే ఆరోపణలు వస్తున్నాయి. భద్రాచలం సర్పంచ్ ఎన్నిక సంబంధించి ప్రధాన పార్టీలో నెలకొన్న ఈ పరిస్థితి ఆ పార్టీలో భిన్నమైన అభిప్రాయాలకు ఊతమిచ్చింది.







# దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు

- **వెంకటాపూర్ మండల విద్యాశాఖాధికారి టి ప్రభాకర్.**

**డీ డీ 9వార్త, ములుగు బ్యూరో :**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు ,క్యారమ్,మ్యూజికల్ చైర్ తదితర ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థుని,విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి టి. ప్రభాకర్ మరియు ప్రాథమిక పాఠశాలు ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవరావు * చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది. దివ్యాంగులు ఏదో ఒక అవయవం లోపం ఉండడం వలన వారిని తక్కువ చేసి చిన్నచూపు చూడడం సమంజసం కాదని ఎంతోమంది దేశంలో గాని ప్రపంచంలో విద్యను నమ్ముకుని చాలామంది ఉన్నతమైన స్థానంలో దివ్యాంగులు ఉన్నారని వారికి తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు ప్రత్యేక వారిపై చొరవ చూపి వారు కూడా సాటి విద్యార్థి వలె అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధిక మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాలుగా సదుపాయాలను కల్పిస్తుందని వారి తల్లిదండ్రులు ఇలాంటి పిల్లలపై శ్రద్ధ చూపకుండా ఉండకూడదని వారు కూడా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో *ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు రాజయ్య, స్వప్న, సుమలత,ఐఆర్పీలు గంగాధర్,సుకన్య,సీఆర్పీ కుమార్ పాద్య దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది మన జాతర - ఒకే జట్టులా కలిసి పని చేద్దాం

- **మేడారం మహా జాతరను విజయవంతం చేద్దాం**
- **గత పుణ్యం వల్లే తల్లులకు సేవ చేసే అదృష్టం దక్కింది**
- **జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జనవరి నెలలో నిర్వహించనున్న మేడారం మహా జాతర విజయవంతం కోసం అవసరమైన సమన్వయ చర్యలపై జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఈరోజు పూజార్లతో మరియు అభ్యుదయ సంఘం యువతతో సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ, "ఇది మన జాతర... అందరం ఒక జట్టు లా కలిసి పనిచేస్తేనే జాతర విజయవంతమవుతుంది. గత పుణ్యం వల్లే ఈ జాతర లో తల్లులకు సేవ చేసే అదృష్టం మనందరికీ లభించింది అని అన్నారు.

**సమన్వయం – భద్రతపై కీలక సూచనలు**

పూజారులు, యువత కోసం ప్రత్యేక పాసులు జారీ చేసి పూజారులు, యువత, పోలీస్ శాఖ మధ్య సమన్వయ లోపం లేకుండా కృషి చేస్తానని సూచించారు.

ఈ సంవత్సరం మేడారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతుండటంతో భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు ఇందుకోసం 10,000 మందికి పైగా పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్తో సమీక్షించి, పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తయ్యేలా విజ్ఞప్తి చేస్తానని ఎస్పీ గారు అన్నారు.

**ట్రాఫిక్ నియంత్రణ – పార్కింగ్ ఏర్పాట్లు**

గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యలు లేకుండా మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడు సులభంగా దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పూజారులు, యువత, మేడారం ప్రజలు, పోలీసులు అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేసి, ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఒక కుటుంబం లా పని చేసి మహా జాతరను విజయవంతం చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క -సారలమ్మ పూజారులు, గోవింద రాజు, పగిడిద్ద రాజు పూజారులు ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ దయాకర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, అభ్యుదయ యూత్ యువత కన్నెపల్లి యువత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

## - సీఐ వెంకటేశ్వరరావు

**పినపాక , డిసెంబర్ 3, (డి డి 9 వార్త)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా జరిగేలా గ్రామస్తులు సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. బుధవారం పినపాక మండలం, సీతారాంపురం గ్రామంలో డి.ఎస్.పి ఆదేశాల మేరకు సిఐ వెంకటేశ్వర రావు, ఎస్సై సురేష్ తో కలిసి ప్రజలకు ఎన్నికల నియమావాలి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, దాడులు, అల్లర్లు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా, భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా ఉండేలా పోలీస్ శాఖ అండగా ఉంటుందని అన్నారు. శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీలకు అన్నింటికి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# కన్నాయిగూడెం ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య ధోరణి

- **పాము కాటు ఘటన తర్వాత కూడా మారని వైద్య సేవలు**
- **అత్యవసరంలోనూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి**

**కన్నాయిగూడెం, డిసెంబర్ 3,డిడి-9వార్త :**

ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితులు ప్రజల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. పాము కాటు కారణంగా ఇటీవల ఓ బాలుడు మృతి చెందిన ఘటనలో ఆసుపత్రిలో వైద్యుడు లేకపోవడం, యాంటీ వెనం అందుబాటులో లేకపోవడం ఆరోగ్య శాఖ నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేసింది. విమర్శల నేపథ్యంలో డాక్టర్ను బదిలీ చేసినా ఆసుపత్రి సేవల్లో ఎలాంటి మార్పు లేకపోవడం ప్రజలను మరింత నిరాశకు గురిచేస్తోంది.ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో ఉన్న ధర్మయ్యను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకురాగా అక్కడ డాక్టర్, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఖాళీగదులే కనిపించాయి. అత్యవసర పరిస్థితుల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో కుటుంబం తప్పనిసరిగా 40 కి.మీ దూరంలోని ఏటూరునాగారం ఆసుపత్రికి ప్రైవేట్ వాహనంలో తరలించడం జరిగింది. వైద్యసిబ్బంది లేనితనం, అత్యవసర ఔషధాల కొరత, పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామీణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు సమయంలో కూడా ఆసుపత్రిలో స్టాఫ్ కనిపించకపోవడం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో అనిశ్చితిని పెంచుతోంది. వెంటనే డాక్టర్లు, సిబ్బంది నియామకం చేయాలని, 24 గంటల వైద్య సేవలను పునరుద్ధరించాలని, అత్యవసర మందులను శాశ్వతంగా అందుబాటులో ఉంచాలని గ్రామస్థులు ఆరోగ్య శాఖను కోరుతున్నారు. "భవనం ఉండటం కాదు... సేవలు అందుబాటులో ఉండాలే గానీ ప్రజల ప్రాణాలు కాపాడబడవు" అంటూ ప్రశ్నిస్తున్నారు.

# కన్నాయిగూడెం మండలంలో ప్రారంభమైన మూడో విడత నామినేషన్

**కన్నాయిగూడెం, డిసెంబర్ 3, డిడి-9వార్త :**

మండలంలోని రైతు వేదికలో మంగళవారంమూడో విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. సర్పంచ్ పదవికి తుపాకులగూడెం గ్రామానికి చెందిన పిరీల స్వప్న (సురేష్) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొట జ్యోతి (నాగేష్) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి. అవినీతి నిర్మూలన యువతతోనే సాధ్యమని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రతి ఎన్నికల్లోనూ పోటీ చేస్తేనే సమాజ సేవలో నిజమైన మార్పు వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కూడా యువత, నిరుద్యోగుల అంకిత భావంతోనే సాధ్యమైందని గుర్తుచేశారు. యువత తలుచుకుంటే గ్రామాలే కాదు, రాజ్యాలు కూడా మారగలవని, గ్రామాల అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని తెలిపారు. ప్రజలు యువ నాయకులను ప్రోత్సహించి, ఆదర్శవంతమైన గ్రామాల నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, పార్టీ కార్యకర్తలు,యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పందికుంట 3 వ వార్డులో

# ఇంటింటా ప్రచారం

- **మమ్మల్ని గెలిపిస్తే మీ సేవకులం అవుతాం**
- **టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సాధం ఐలు మల్లు**
- **3 వ వార్డు సభ్యులు గడ్డం భద్రయ్య**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
మమ్మల్ని సర్పంచ్ గా వార్డు సభ్యుడిగా గెలిపిస్తే ప్రజాసేవకులం అవుతామని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సాదం అయిలు మల్లు, మూడవ వార్డు సభ్యులు గడ్డం భద్రయ్యలు అన్నారు. పందికుంట గ్రామంలో మూడో వార్డులో వారు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.., తమను భారీ మెజారిటీతో గెలిపిస్తే అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే దిశలో కృషి చేస్తామని వారు అన్నారు. వారి వెంట మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క కుమార్, నాయకులు సాధం కుమారి తదితరులు ఉన్నారు.




# వలస లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వద్దు...

- **మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కమిటీ.**

**డిసెంబర్03. డిడి 9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండల తాసిల్దార్ మేడ వేణుగోపాల్ కి తెలంగాణ భూమిపుత్ర ఆదివాస సంఘం మండల కమిటీ వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంగం మండల అధ్యక్షుడు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ.. చత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం విజయపురి కాలనీ, శ్రీరంగాపురం గ్రామాలలో.. వలస వచ్చి నివాసముంటున్న లంబాడీలు.. చతిస్గడ్ రాష్ట్రంలో బీసీలుగా చలామణి అవుతున్నారని, తెలంగాణ వచ్చి మేము ఎస్టిలేమంటూ ఎస్టీ సర్టిఫికెట్లు అక్రమంగా పొందే ప్రయత్నాలు చేస్తున్నారని.. ఇది చట్టరీత్యా నేరమని.. ఈ విషయంపై గత తాసిల్దార్ కి వలస వచ్చిన లంబాడీలకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వ వద్దు అని వినతి పత్రం సమర్పించామని.. ఆయన దీనిపై విచారణ జరిపి చత్తీస్గడ్ రాష్ట్రంలో లంబాడీలు బీసీలుగా చలామనవుతున్నారని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారని. కాబట్టి లంబాడాలకు ఇచ్చిన ఎస్టి కుల దృవీకరణ పత్రాలు తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉండడం రామచంద్ర ప్రసాద్, పూణే పవన్ కుమార్, బుగ్గం జగ్గయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెరిక కుల అభివృద్ధే మా ధ్యేయం!

- **ఐక్యతతో ముందుకు — హక్కులు మా సొంతం**
- **రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య**



**మంగపేట,డిసెంబర్ 03డీడీ 9వార్త**
సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పెరిక కుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య కోరారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో జరిగిన ములుగు జిల్లా పెరిక కుల సదస్సులో ప్రధాన అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. పెరిక కుల ఐక్యతతోనే హక్కులను సాధించవచ్చని, ప్రతి జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని పునాదిగా చేసుకొని జీవనం సాగించే పెరిక కుల కుటుంబాలు విద్యా, రాజకీయ, ఉద్యోగాల్లో ముందుకు సాగేందుకు సంఘం కృషి చేస్తుందని చెప్పారు.

**బి.సి లకు రాజకీయాల్లో సరైన వాటా రావాలి**

ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్ మాట్లాడుతూ—దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనభై ఏళ్లు పైబడినా బి.సి లు ఇంకా మౌళిక రంగాల్లో వెనకబడి ఉన్నారని, జనాభా నిష్పత్తి ప్రకారం బి.సి రిజర్వేషన్ల కోసం జరుగుతున్న పోరులో పెరిక కులస్తులు ముందుండాలని పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యంతో రాజకీయాల్లో వాటాను సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఆక రాధాకృష్ణ, చింతం లక్ష్మీనారాయణ, బొలిశెట్టి రంగారావు, అప్పని సతీష్, పూజారి సమ్మయ్య, చిలకమారి పుల్లయ్య, దంతెనపల్లి నరేందర్ తదితరులు.

**ములుగు జిల్లా పెరిక కుల సంఘం కొత్త అధ్యక్ష–కార్యదర్శులు ఎన్నిక**

ములుగు జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా పల్నాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సాయిని శ్రీనివాస్లును, అధికార ప్రతినిధిగా ధర్మపురి శ్రీనివాస్ను, అధ్యక్షుడిగా పూజారి సురేందర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఎన్నికైన అనంతరం పల్నాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ—**

జిల్లాలో పెరిక కుల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తానని, ములుగు జిల్లా కేంద్రంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే జిల్లా పూర్తి కమిటీని ప్రకటించి భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థుల మధ్య ప్రచార పోరు తీవ్రం

**పినపాక , డిసెంబర్ 3 . డి డి 9 వార్త...**
పినపాక ,మణుగూరు, కరకగూడెం స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో ప్రచార హోరు మరింత వేగం పుంజుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు, అలాగే స్వతంత్రులు ప్రచార రంగంలో దిగి గ్రామాలు, వార్డుల్లో సందడి సృష్టిస్తున్నారు. ప్రతి అభ్యర్థి తనకు వచ్చిన గుర్తును ప్రజల్లో విస్తృతంగా పరిచయం చేస్తూ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ప్రచార వాహనాలు ఎన్నికల జోష్‌ను పెంచుతున్నాయి. పార్టీ ఆధారంగా జరిగే ప్రచారం కూడా ఆకర్షణీయంగా ఉంది. బీఆర్ఎస్ నాయకులు తమ అభ్యర్థుల



అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చిన్న చిన్న సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చేసిన హామీలు, పార్టీ విధానాలను వివరించి తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు కృషి చేస్తున్నారు. వీటితో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ గుర్తింపును బలపడించేలా ఇంటింటికి చేరి స్థానిక సమస్యల పరిష్కారంపై హామీలు ఇస్తున్నారు. సమూహ సమావేశాలు, తలుపుతట్టే ప్రచారం, ప్రచార గీతాలు, ర్యాలీలు అన్ని ప్రాంతాల్లో చురుగ్గా సాగుతున్నాయి. యువతను ఆకర్షించేందుకు సోషల్ మీడియాను కూడా బలంగా వినియోగిస్తున్నారు. వీడియో సందేశాలు, ప్రత్యక్ష ప్రసారాలు, ప్రచార చిత్రాలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి. అభ్యర్థుల గత సేవలు, వ్యక్తిగత ప్రతిష్ఠ, పార్టీ బలం, స్థానిక సమస్యలపై వారి దృష్టి వంటి అంశాలు ఓటర్లలో చర్చనీయాంశంగా మారాయి. గ్రామాల్లో రాజకీయ చర్చలు వేడెక్కుతున్నాయి. ఎవరి ప్రచారం ప్రజలకు ఎక్కువగా చేరువవుతుందో, ఎవరు విజయం సాధిస్తారో అన్న దానిపై ఊహాగానాలు కూడా పెరుగుతున్నాయి. మొత్తం మీద బీఆర్ఎస్, కాంగ్రెస్, స్వతంత్రుల ప్రచారంతో గ్రామాలు ఎన్నికల వాతావరణంతో రసవత్తరంగా మారాయి...

# భారీ ర్యాలీ తో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

- **వరలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **-దంతులూరి విశ్వనాథ ప్రసాదరావు**



**వాజేడు,డిసెంబర్3,(డిడి9 వార్త):**
ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. పార్టీ తరఫున బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొడ్డే సాయి బాబు,వరలక్ష్మి దంపతులు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా అంగరంగ వైభవంగా తరలివచ్చి బలం చాటాయి.అదే సందర్భంలో 9 మంది వార్డు సభ్యులు కూడా నామినేషన్ దాఖలు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. పేరూరు గ్రామ ప్రజల విశేష స్పందనతో కార్యక్రమం ఘనవిజయవంతమైంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరావు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేసే సమయం వచ్చింది. పార్టీ తరఫున పోటీ చేస్తున్న గొడ్డే వరలక్ష్మిని పేరూరు గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, నాగారం మాజీ సర్పంచ్ పల్లడి ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారం సర్వేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నల్లగా రమేష్, గుడివాడ సత్యనారాయణ, బొల్లె వెంకన్న, పోలూరి వేణు తదితరులు పాల్గొన్నారు



# బోనకల్ కాంగ్రెస్ లో భారీ చేరిక

- **సొంతగూటికి మాజీ సొసైటీ అధ్యక్షుడు**
- **గతంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం**

**బోనకల్,డిసెంబర్ 03,(డీడీ9 వార్త):**

మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న నరసింహ గౌడ్ కాంగ్రెస్ కండువాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సొంతగూటికి చేరారు. గతంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో పనిచేసిన యార్లగడ్డ చిన్న నరసింహ పార్టీలో చురుకుగా పాల్గొంటూ భట్టి విక్రమార్కకు బోనకల్ లో ప్రధాన అనుచరులుగా ఉన్నారు . గతంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అదేవిధంగా గ్రామ సొసైటీ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. కానీ కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో సొంత గూటిని వదిలిన యార్లగడ్డ చిన్న నరసింహ తిరిగి మరల కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు, పాసంగులపాటి కోటేశ్వరరావు,చావా వెంకటేశ్వరరావు, పోటు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన గిరిజన యువకులు త్వరగా ఉద్యోగాలు పొందాలి

**భద్రాచలం, డిసెంబర్ 3 డిడి9 వార్త**

ఐటీడీఏ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ గిరిజన యువకులు కాలయాపన చేయకుండా వెంటనే వివిధ సంస్థలను సంప్రదించి డ్రైవర్ ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. బుధవారం నాడు ఆయన తన ఛాంబర్‌లో... వైటీసీ ద్వారా లైట్ మోటార్ వెహికల్ మరియు వరంగల్ జోనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కాలేజీలో హెవీ మోటార్ వెహికల్ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువకులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో శిక్షణ అనుభవాలు, వసతి సౌకర్యాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీవో రాహుల్ మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న వారికి భద్రాద్రి కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్టీఓ ద్వారా



డ్రైవింగ్ లైసెన్సులు అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విమానాశ్రయాలు, నవత ట్రాన్స్‌పోర్ట్, సింగరేణి బొగ్గు గనులలో డ్రైవర్లకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని, ఈ సంస్థల ప్రతినిధులను సంప్రదించి ఉద్యోగాలు పొందాలని ఉద్బోధించారు. అనతి కాలంలోనే అందరూ ఏదో ఒక కంపెనీలో డ్రైవర్ ఉద్యోగాలు చేస్తున్నట్లు తన దృష్టికి రావాలని ఆకాంక్షించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వ్యక్తిగత, ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే మత్తు పదార్థాలకు, డ్రంకన్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని గట్టిగా హెచ్చరించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొందరు గిరిజన యువకులు ముందుకు వస్తే వారికి కూడా డ్రైవింగ్ శిక్షణ అందించి జీవనోపాధి కల్పించడానికి ఐటీడీఏ సిద్ధంగా ఉందని పీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజన యువకులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి సీతక్క ...

**మంగపేట డిసెంబర్ 03డీడీ9 వార్త**

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన రామగిరి దుర్గాభవానిజగదీష్ కూతురు ఐశ్వర్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి సీతక్క .. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, చల్వాయి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మేకల రాధ, మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ...



# సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న

**(డి డి 9 వార్త ), డిసెంబర్ 03, పెద్దపల్లి జిల్లా**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన ఆంగోత్ రవి నాయక్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తన సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. చత్తీస్ గడ్ లోని రాయపూర్ ఎస్ ఐ టి లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గత పది సంవత్సరాలుగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తన సొంత ఊరిని ఉన్నత గ్రామంగా, గ్రామంలో ఉన్నటువంటి యువత విద్యాపరంగా అక్షరాసులుగా, మౌలిక సదుపాయాల కల్పనలో ఆధునికంగా మంచి రహదారులు, మంచినీటి వసతులు, విద్యా సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు, నిరుపేదలకు నీడ, గూడు, గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కారం చేస్తూ ఒక పాలకుడా ఒక పాలకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ప్రజలు ఆశీర్వదించి అభిమానించి ఓటు వేయాలని గ్రామ ప్రజలను అభ్యర్థిస్తున్నట్లు ఆంగోత్ రవి నాయక్ తెలిపారు.



# కాంగ్రెస్ కు షాక్ బీఆర్ఎస్ లో చేరిన అక్షయ లక్ష్మీనారాయణ దంపతులు

**మంగపేట డిసెంబర్ 3 డిడి 9 వార్త**

ఏటూరునాగారం గ్రామ పంచాయతీ 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలం మరింత పెరిగింది. కాంగ్రెస్ పార్టీని వీడిన ఆవుల అక్షయ లక్ష్మీనారాయణ దంపతులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు దంపతులకు కండువా కప్పి స్వాగతం పలికారు. ఆవుల అక్షయ మాట్లాడుతూ పేదల కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడు లక్ష్మణ్ బాబు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడుతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం మా మద్దతు కాకులమర్రి శ్రీలత కి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ...

**మణుగూరు.డిసెంబర్3 (డి డి 9వార్త)**

మణుగూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం రోజుతో ముగిసింది. చివరి రోజు వరకు పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో పలు స్థానాల్లో పోరు ఆసక్తికరంగా మారింది. రాజకీయ పార్టీల విలువైన సమీకరణలు, ఊహాగానాలు ముగియడంతో ఇప్పుడు అసలు పోరు ఎవరెవరిమధ్య జరుగనుందనే విషయంపై ప్రజల్లో చురుకైన చర్చ కొనసాగుతోంది. ఉపసంహరణ పూర్తికావడంతో ఎన్నికల యంత్రాంగం తుది జాబితాను విడుదల చేసింది

## కూనవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా శ్రీమతి సకిని అశ్విని పేరును ఖరారు చేసిన మండల బి ఆర్ ఎస్ పార్టీ...

**మణుగూరు.డిసెంబర్3 (డి డి 9వార్త).**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా కీ.శే పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కోడలు శ్రీమతి సకిని అశ్విని పేరును ఖరారు చేసినట్లు మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రకటించింది. వీరి ఎన్నికల గుర్తు క్రికెట్ బ్యాట్.క్రికెట్ బ్యాట్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని వారు కోరారు.

## భద్రాచలం ట్రైబల్ మ్యూజియం అద్భుతం యూఎస్ఏ రిటైర్డ్ ప్రొఫెసర్లు ప్రశంస

- **గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తున్న మ్యూజియం రూపకల్పనపై ఐటీడీఏ పీఓ రాహుల్‌కు అభినందనలు**



**భద్రాచలం, డిసెంబర్ 03 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం అద్భుతంగా ఉందని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (USA) ఐటీ సంస్థ రిటైర్డ్ ప్రొఫెసర్లు శ్రీమతి శశియసి, సువర్ణలు ప్రశంసించారు. అంతరించిపోతున్న గిరిజన తెగల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానాలను పర్యాటకులకు స్పష్టంగా ప్రతిబింబించేలా మ్యూజియంను రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం నాడు మ్యూజియంను సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని పర్యాటక స్థలాల సందర్శన తర్వాత శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనానికి భద్రాచలం వచ్చామని తెలిపారు. ఇక్కడి దర్శనీయ స్థలాలను వాకబు చేయగా, ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం గురించి తెలిసి సందర్శించినట్లు చెప్పారు మ్యూజియంలో పొందుపరిచిన పాతకాలపు పనిముట్లు, కళాఖండాలు చాలా బాగున్నాయన్నారు. నేటి తరం యువతకు గిరిజన చరిత్ర తెలిసేలా ప్రతి కళాఖండం చరిత్రను తెలుగు మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పూర్తి అవగాహన కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గిరిజన సమాచారాన్ని మ్యూజియం నిర్వాహకులు స్పష్టంగా తెలియజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారు కోయ మహిళల సాంప్రదాయ దుస్తులను ధరించారు.



# యువతలో స్ఫూర్తి నింపుతూ... తొలి వార్డు నుంచి బరిలోకి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ పోటీ

- **యువతలో మార్పు కోసమే**
- **స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన తాటి వెంకటేశ్వరరావు**
- **రాజకీయాల్లో మార్పు కోసమే పోటీ**
- **యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు**



**వెంకటాపురం (డిసెంబర్ 3, డిడి9 వార్త)**

స్థానిక ఎన్నికల సమరం మొదలైన వేళ, వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ మొదటి వార్డు స్వతంత్ర అభ్యర్థిగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ తాటి వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేసి సంచలనం సృష్టించారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతోనే తాను బరిలోకి దిగుతున్నానని, ఈ సందర్భంగా యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో మార్పు తేవాలని ఆయన పిలుపునిచ్చారు.

వెంకటాపురం మండల కేంద్రంలో స్థానిక పోరుకు నామినేషన్ల పర్వం ప్రారంభం కాగా, మొదటి రోజునే తాటి వెంకటేష్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం ఆయన డిడి9 వార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ... "ప్రస్తుత రాజకీయాల్లో నిజమైన మార్పు రావలసిన అవసరం ఉంది. కేవలం పార్టీల చట్రంలో కాకుండా, స్వతంత్ర భావజాలంతో యువతరం ఎన్నికల్లో పాల్గొనాలి. అప్పుడే మన గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయి" అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా మొదటి వార్డు ఓటర్లందరూ తనకు ఓటు వేసి గెలిపిస్తే, గ్రామ సేవకే తన సమయాన్ని అంకితం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**-- గ్రామస్తుల హర్షం -- ప్రశ్నించే తత్వం ఉన్న యువత రావాలి**

సోషల్ మీడియా వేదికగా మండల సమస్యలపై తనదైన శైలిలో వీడియోలు చేస్తూ, అధికారులను నిలదీసే తత్వం తాటి వెంకటేష్‌ది. తన వీడియోల ద్వారా స్థానిక యువతను మేలుకొలుపుతూ, ప్రశ్నించే తత్వాన్ని పెంచే వెంకటేష్ లాంటి యువకుడు రాజకీయాల్లోకి రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నామినేషన్ దాఖలు చేయడాన్ని ప్రజలు స్వాగతించారు. "ప్రశ్నించే గుణం ఉన్న యువత రాజకీయాల్లోకి వస్తేనే మంచి జరుగుతుంది. వెంకటేష్ మార్గంలో మిగతా యువత కూడా స్థానిక ఎన్నికల్లో పాల్గొనాలి," అని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తాటి వెంకటేష్ అభ్యర్థిత్వం ఈ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశం ఉంది.



# ఐటీడీఏ పీఓ బి. రాహుల్ దంపతుల ఉదారత

- **వికాసం చిన్నారులతో సరదాగా గడిపి, క్రీడా వస్తువుల అందజేత**

**భద్రాచలం, డిసెంబర్ 03 డిడి9 వార్త**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ జీవిత భాగస్వామి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి భద్రాచలం పట్టణంలోని వికాసం పాఠశాలను వారు సందర్శించారు. ఈ పాఠశాలలో చదువుతున్న చెవిటి, మూగ, వికలాంగ చిన్నారులతో వారు ఉల్లాసంగా గడిపారు. పిల్లల సమక్షంలో పీఓ దంపతులు కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్ట్ హాలును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా, పిల్లలు ఆడుకోవడానికి వీలుగా ₹ 70,000 విలువ గల క్రీడా వస్తువులను దంపతులు అందజేశారు. పీఓ రాహుల్ మాట్లాడుతూ, చిన్నారుల వికాసం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. "ఈ పిల్లలు తమకు కావలసినవి అడగలేరు, కాబట్టి మీరే తల్లిదండ్రులుగా భావించి వారికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి," అని ఉపాధ్యాయులను కోరారు. ముఖ్యంగా, చలికాలం దృష్ట్యా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్న చిన్నారులను క్రీడలలో కూడా పాల్గొనేలా ప్రోత్సహించి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని ఆయన అభినందించారు.



ఈ సందర్భంగా చిన్నారులు సైగల ద్వారా ప్రదర్శించిన నాట్యాన్ని తిలకించి ఆయన మురిసిపోయారు. తీరిక దొరికినప్పుడల్లా పాఠశాలను తప్పకుండా సందర్శించి, పిల్లలతో సమయం కేటాయిస్తానని పీఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, డిఇ హరీష్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏపిఓ పవర్ వేణు, వికాసం పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న కుమారి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమాజానికి సేవ చేయాలి- ఐటీడీఏ పీవో బి. రాహుల్

- **భద్రాచలం బీఈడీ కళాశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం**
- **విద్యార్థినులకు పోటీ పరీక్షల కోచింగ్ ఇప్పిస్తామని హామీ**

**భద్రాచలం, డిసెంబర్ 03 డిడి9 వార్త**

ఉపాధ్యాయ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు వాస్తవాలను తెలుసుకొని, ఉత్తమ ఉపాధ్యాయులుగా గిరిజన సమాజానికి సేవ చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటీసీ పేపర్ బోర్డ్ సహకారంతో రూ. 3 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల క్రమశిక్షణను, వారు జీవితంలో స్థిరపడడానికి ఎంచుకున్న లక్ష్యాలను అడిగి తెలుసుకొని, వారిని అభినందించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, బీఈడీ విద్యార్థినులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలు, వనరులు సమకూరుస్తామని, అలాగే కళాశాలలో టెట్, డీఎస్సీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇప్పించడానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చినప్పుడే చదువుకు సార్థకత చేకూరుతుందని ఆయన అన్నారు. సేవా దృక్పథంతో కళాశాలకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఐటీసీ పేపర్ బోర్డ్ వారికి పీవో ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరా నాయక్, డిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఐటిసి పేపర్ బోర్డ్ ఉన్నతాధికారి చంగల్ రావు, విద్యార్థినులు పాల్గొన్నారు.





# వాజేడు నాగారం సమగ్ర విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**వాజేడు, డిసెంబర్ 3 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు నాగారం సమగ్ర విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల విద్యాధికారి, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. ప్రభుత్వం అందించే విద్యా వేతనాలు, ప్రత్యేక శిబిరాలు వంటి సదుపాయాలను సమయానికి ఉపయోగించుకోవాలని, ప్రత్యేక శిబిరాల్లో తమ పిల్లలకు అవసరమైన ధృవపత్రాలు పొందితే భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందని వెల్లడించారు.

అలింకో సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వైద్య శిబిరం నిర్వహించగా, పది మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలను అందించేందుకు నిర్ణయించిందని తెలిపారు. అలాగే ఇతర సేవలను కూడా తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోజ్, ఉపాధ్యాయులు శిరీష, గని, సమగ్ర విద్యా వనరుల ఉపాధ్యాయుడు దుర్గానంద్, ప్రత్యేక ఉపాధ్యాయురాలు లక్ష్మి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రచారం జోరు.. షురూ

**చర్ల, డిసెంబర్ (డిడి 9 వార్త)**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం గురువారం నుండి జోరందుకోనుంది. మొదటి విడత, రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ గత మంగళవారం తో ముగిసింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ తో పాటు సర్పంచ్ అభ్యర్థులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల గుర్తులు కేటాయించారు. చర్ల మేజర్ పంచాయతీ లో సర్పంచ్ స్థానానికి ఐదుగురు నామినేషన్లు సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేపటినుండి సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. పంచాయతీ ఎన్నికలలో ప్రధాన పార్టీల సర్పంచ్ అభ్యర్థులు సీనియర్ పార్టీ నాయకుల మార్గదర్శకత్వంలో ప్రచారం చేయనున్నారు. హోరా హోరీగా సాగబోయే ప్రచారంలో నువ్వా నేనా అనే రీతిలో ఎవరిదైన శైలిలో వారు ప్రచారం చేయనున్నారు. ఈ తరుణంలో చర్ల మండలం లో ఎన్నికల వాతావరణం నెలకొంది. బుధవారం ప్రకటించిన జాబితా ప్రకారం చర్ల సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల పేర్లు ఎన్నికల గుర్తులు బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణవేణి. ఎన్నికల గుర్తు ఉంగరం బీజేపి పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి బేతంచర్ల నర్స వేణి. ఎన్నికల గుర్తు బ్యాట్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం. ఎన్నికల గుర్తు లేడి పర్సు బీఎస్పీ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గుర్రాల దుర్గాభవాని. ఎన్నికల గుర్తు కత్తెర బీజేపి పార్టీ తరపున పోటీ చేస్తున్న మరొక అభ్యర్థి ఎట్టి ఆమని. ఎన్నికల గుర్తుపుట్ బాల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులలో ఎవరు సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకొనున్నారో ఓటర్ మహాశయులు వేసే ఓటు పైనే ఆధారపడి ఉంది.



Annexure –I

List of Free Symbols for the Post of Sarpanch, Gram Panch

| S. No. | Symbols in English and Telugu | Specimen Symbol |
|---|---|---|
| 1 | Ring ఉంగరము | |
| 2 | Scissors కత్తెర | |
| 3 | Bat బ్యాట్ | |
| 4 | Football ఫుట్ బాల్ | |
| 5 | Lady Purse లేడీ పర్సు | |



# ఎన్నికల శిక్షణ కేంద్రాల పరిశీలన

- **లోపాలకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలి - సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి**

**భద్రాచలం, డిసెంబర్ 03, (డిడి9 వార్త)**

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం కూడా చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. పరిశీలకులు ముందుగా ఆర్వోలు (Returning Officers), ఏఆర్వోల (Assistant Returning Officers) శిక్షణ కేంద్రాలను సందర్శించారు. పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీ, బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, భద్రాచలం మండలంలోని రైతు వేదికలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను ఆయన తనిఖీ చేశారు. శిక్షకులు అందిస్తున్న మార్గదర్శకాలు, శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులను పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ, కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల విధులపై ఇస్తున్న శిక్షణ నాణ్యతను సమీక్షించి, మౌలిక వసతులు సమృద్ధిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకం. ప్రతి ఎన్నికల సిబ్బంది చట్టబద్ధంగా, అత్యంత జాగ్రత్తగా తమ విధులను నిర్వర్తించాలి. శిక్షణా దశలోనే అన్ని విధానాలపై పూర్తిగా అవగాహన చేసుకుని, క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి. చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో జాగ్రత్త వహించాలి" అని అధికారులను ఆదేశించారు.

**నామినేషన్ కేంద్రాల తనిఖీ**

అనంతరం పరిశీలకులు లక్ష్మీదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మీదేవిపల్లి, జీపీ శ్రీనగర్ కాలనీ, అలాగే సుజాత్‌నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా, జీపీ సర్వారం నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రత, క్యూలైన్ వ్యవస్థలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగానే కార్యాచరణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని పరిశీలకులు తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





- భర్త అడుగుజాడల్లోనే ప్రచారం
- మార్పే లక్ష్యంగా లక్ష్మణ అస్త్రం
- శ్రీలతను గెలిపించడం అదృష్టం అంటున్న ఆ ప్రాంత శ్రేణులు
- ఆరంభంలోనే విజయం, 13వ వార్డు ఆయనకే సొంతం
- ప్రజా సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడికే పట్టం
- గల్లీ గల్లీలో ప్రచారం జోరు
- అడగడుగునా జన నీరాజనాలు
- బీఆర్ఎస్ కు బ్రహ్మరథం పడుతున్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు

# శ్రీలత గెలుపు కై లక్ష్మణ వ్యూహం



**ఏటూరునాగారం, డీడీ9 వార్త** ములుగు జిల్లా ఏటూరునాగారం మేజర్ పంచాయతీ బీఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత గెలుపు ఖాయం అని భావించిన పార్టీ అధిష్టానం తననే అభ్యర్థిగా ప్రకటించాలని నిర్ణయించి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడి సతీమణినే బరిలోకి దింపడంతో ఎన్నికలు మరింత రసవత్తరంగా మారాయి.. కాకులమర్రి శ్రీలత తన భర్త అడుగుజాడల్లో లక్ష్మణ బాణంలా దూసుకుపోతుంది. లక్ష్మణ్ బాబు మార్క్ రాజకీయం శ్రీలతకు అదనపు జన ఆదరణ సొంతమయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో లక్ష్మణ్ బాబు నివాసం ముందు టీఆర్ఎస్ అభిమానులతో జన సంద్రం లా మారింది. ఇప్పటికే లక్ష్మణ్ బాబు అందరి బంధువుగా ఆ ప్రాంత ప్రజల్లో గుర్తింపు పొందారు. ఇది ఆయనకి ఎక్స్‌ట్రా బెనిఫిట్ అవుతుంది.. కాగా ఏ ఇంటికి అవసరం అని వచ్చిన ఆ ఇంటి తలుపులు కొట్టడం సాయం అని వచ్చినవారికి మొండి చెయ్యిచూపించకుండా ఉండేందుకు లక్ష్మణ అయినప్పటికీ వారి సమస్యలు తమ సమస్యలుగా అనుకోని తోచినంత సహాయం చేస్తూ సమస్యల్లో ముందు ఉండడం లక్ష్మణ్ బాబుకి ముందు నుండే ఉంటుంది ఆ స్వభావం కలిగిన వ్యక్తిగా ఆ ప్రాంత వాసులకి సుపరిచితులయ్యాడు అడిగితే ఆలోచించకుండా ఈ తనకు తగిన సహాయం చేసేవాడు ఈ రోజున సర్పంచి పదవి ద్వారా మంచి పనులు సేవ చేసే అవకాశం రావడం సేవ మూర్తికి పట్టు పగ్గాలు అప్పచెప్పినట్టుగా ఆ ప్రాంతవాసుల్లో చెప్పలేని ఆనందం నెలకొంది ఏం చేసినా తమ సేవా మూర్తికి రుణం తీర్చుకోలేని ఆ ప్రాంతవాసులు సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిపించి సర్పంచి పదవిని బహుకరించేందుకు సిద్ధమవుతున్నట్టుగా కార్యకర్తలు మరియు అభిమానులు తెలియపరిచారు ఇప్పటికే ఆ మండలంలో అత్యవసర వాహనాలను ఏర్పాటు చేసి ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టి ఆపద్బాంధవుడిగా పేరుగాంచిన లక్ష్మణ రావు అలాగే నిత్యం అన్నదాత పేరుతో తమ ఇంటి తలుపులు ఎవరు తట్టినా వారి కడుపు నిండా అన్నం పెట్టి పంపించే వారు అని కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు ఈ నేపథ్యంలో సాక్షాత్తు అన్నపూర్ణమ్మకి శ్రీలతకు సర్పంచి పదవి అభ్యర్థిగా బరిలో దిగడంతో ఇన్ని సేవా కార్యక్రమాలు చేసిన ఒక మంచి మనిషిని మేము వదులుకోమని కార్యకర్తలు మరియు ఆ ప్రాంత వాసులు అభిమానులు గ్రామ ప్రజలు అందరూ కలిసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పడం జరిగింది



